Question Paper Booklet Number (Candidate to enter and bubble this number in the OMR Answer Sheet)	Q	
	Signature of the invigilator (to be obtained by the candidate)	Hall Ticket Number (To be filled by the candidate below)

Duration : ***150*** *Minutes* *Max. Marks :* ***150***

INSTRUCTIONS TO CANDIDATES

1. CANDIDATE SHOULD READ ALL THE INSTRUCTIONS PRINTED ON THE QUESTION PAPER BOOKLET BEFORE STARTING TO ANSWER.
2. Candidate shall write the Hall Ticket Number in the box provided on this Question Paper Booklet before opening the SEAL.
3. Candidate should not open the Question Paper Booklet SEAL, until the indication is given by the invigilator to start answering.
4. On opening the Question Paper Booklet SEAL and before entering the Question Paper Booklet Number on the OMR Answer Sheet ensure that the Question Paper Booklet contains all the 150 multiple choice questions printed on it. If there are any defects like missing papers, missing questions, improper print, please ask the invigilator for replacement of the Question Paper Booklet immediately.
5. Only after satisfying that the Question Paper Booklet is in full shape, the candidate shall enter the Question Paper Booklet Number on the OMR Answer Sheet.
6. Each question is followed by 4 choices : and Candidate has to select only one answer choice and darken the appropriate circle for that question in the OMR Answer Sheet. If more than one circle is darkened for any question, it will be considered as invalid.
7. Candidate has to obtain the signature of the invigilator in the appropriate box provided on the Question Paper Booklet.
8. Rough work should be done only in the space provided for that purpose in the Question Paper Booklet. No other loose sheet of paper will be allowed into the Examination hall.
9. Do not mark answer choices on the Question Paper Booklet. The digital copy of each candidate's answered OMR Answer Sheet will be made available in the candidate's login in due course.
10. The Question Paper Booklet is printed bilingually. viz., English/Telugu or English/Urdu. In case of any discrepancy between English and Telugu or between English and Urdu versions, English version shall be treated as final. If appropriate word for any English word is not found in Telugu or Urdu, it would be transliterated.
11. Candidate should not leave the Examination hall until the completion of the examination time.
12. Candidate should not leave the Examination hall without giving the biometric attendance. If any candidate does not give his/her biometric attendance, his/her OMR Answer Sheet would not be evaluated.
13. Before leaving the Examination hall, the candidate should hand over the OMR Answer Sheet to the invigilator failing which Criminal Prosecution will be initiated as per law, besides rejecting the candidature for this examination.
14. Candidates are permitted to take away the Question Paper Booklet with them after completion of the examination and it should be preserved till the declaration of results.

అభ్యర్థులకు సూచనలు

1. అభ్యర్థులు సమాధానాలను గుర్తించి వృత్తాలను నింపే ముందే ప్రశ్నాపత్రం లోని సూచనలన్నిటిని తప్పనిసరిగా చదువవలెను.
2. అభ్యర్థులు తమ హాల్ టికెట్ సంఖ్యను ప్రశ్నపత్రము పై నిర్దేశిత స్థలములో సీల్ తెరవకముందే పూరించవలెను.
3. అభ్యర్థులు సీలు చేయబడిన ప్రశ్నాపత్రాలను ఇన్విజిలేటర్ ఆదేశాలు జారీ చేయునంత వరకు తెరవకూడదు.
4. ప్రశ్నపత్రము యొక్క సీల్ తొలగించిన వెంటనే మరియు OMR సమాధాన పత్రములో ప్రశ్నాపత్రం నెంబర్ ను నింపకముందే అందులోని 150 ప్రశ్నలు, వాటికిచ్చిన ఇచ్చికాలు అన్నీ సరిగ్గా ముద్రింపబడ్డాయో లేదో జాగ్రత్తగా పరిశీలించండి. ఏవైనా పేజీలు లేకపోయినా లేదా సరిగా ముద్రింపబడకపోయినా వెంటనే ఇన్విజిలేటర్ ను సంప్రదించి మరియొక ప్రశ్నపత్రాన్ని పొందగలరు.
5. ప్రశ్నపత్రము లోని అన్ని పేజీలు పూర్తిగా మరియు సరిగా ఉన్నవని నిర్ధారించుకున్న తరువాతే OMR సమాధాన పత్రము నందు నిర్దేశించిన స్థలములో ప్రశ్నపత్రము యొక్క బుక్ లెట్ సంఖ్య పూరించవలెను.
6. ప్రతి ప్రశ్నకు నాలుగు ఇచ్చికాలు అనగా మరియు ఇవ్వబడ్డాయి. అభ్యర్థి ఒక సమాధానమును మాత్రమే OMR సమాధాన పత్రములో ఎన్నుకొని దానికి సంబంధించిన వృత్తాన్ని మాత్రమే నింపవలెను. ఒక ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువ వృత్తాలను నింపినచో ఆ ప్రశ్న చెల్లనిదిగా పరిగణించబడుతుంది.
7. ప్రశ్నపత్రము పై నిర్దేశింపబడిన స్థలములో ఇన్విజిలేటర్ సంతకము పొందవలెను.
8. ప్రశ్నపత్రము లో నిర్దేశింపబడిన స్థలమును మాత్రమే చిత్తు పని (rough work) కొరకు ఉపయోగించవలెను. పరీక్షా గదిలోకి విడి కాగితములను అనుమతించబడవు.
9. సమాధాన ఇచ్చికాలను ప్రశ్నాపత్రము పై గుర్తు పెట్టడం అనుమతించబడదు. పరీక్షకు హాజరైన ప్రతి అభ్యర్థి OMR సమాధాన పత్రము యొక్క డిజిటల్ స్కాన్ కాపీని అభ్యర్థి లాగిన్ లో తగిన సమయంలో అందుబాటులో ఉంచబడును.
10. ప్రశ్న పత్రము రెండు భాషలలో (ఇంగ్లీష్/తెలుగు లేదా ఇంగ్లీష్/ఉర్దూ) ముద్రింపబడినది. ప్రశ్నాపత్రము నందు ఇంగ్లీష్ వర్షన్ మరియు తెలుగు/ఉర్దూ వర్షన్‌ల మధ్య ఏదైనా వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ వర్షన్‌లో ఉన్నదే సరియైనది గా పరిగణించబడుతుంది. ఏదైనా ఇంగ్లీష్ పదానికి సరైన తెలుగు లేదా ఉర్దూ పదము లేనిచో, ఇంగ్లీష్ పదమునే తెలుగు/ఉర్దూ లలో వ్రాయబడును.
11. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థి పరీక్ష గదిని విడిచి వెళ్ళటానికి అనుమతించబడదు.
12. బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వకుండా అభ్యర్థి పరీక్షా గదిని వదిలి వెళ్ళడానికి అనుమతించబడదు. ఒకవేళ అలా వెళ్ళినట్లయితే OMR సమాధాన పత్రము మూల్యాంకనం చేయబడదు.
13. అభ్యర్థులు తప్పనిసరిగా OMR సమాధాన పత్రమును తిరిగి ఇచ్చివేయవలెను లేనిచో క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయడం తో పాటు అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం రద్దు చేయబడును.
14. పరీక్ష అనంతరం ప్రశ్నా పత్రాన్ని అభ్యర్థులు తమ వెంట తీసుకొని వెళ్ళవచ్చు. పరీక్ష ఫలితాలను వెల్లడించేవరకు తమ వద్ద ప్రశ్న పత్రాన్ని భద్ర పరచు కోవలెను.

1. Consider the following statements :

A. Level of planning and size of a settlement in Indus Valley Civilization is not strictly co-related. Bigger sites weren't always better planned.

B. The relatively small site of Kalibangan shows higher level of planning than Lothal, which was double in size.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము :

A. సింధు లోయ నాగరికతలో, ప్రణాళికల స్థాయికీ మరియు ఆవాసాల పరిమాణానికీ ఎటి సంబంధమూ లేదు. విస్తృత ఆవాసాలైన మాత్రాన అవి ప్రణాళికాబద్ధమైనవి కావు.

B. చిన్న ఆవాసమైన కాళీబంగన్ లో ప్రణాళికల స్థాయి అంతకన్న రెండింతల పెద్దదైన లోతాల్ కన్న మిన్నగా వుండేది.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

2. Which of the following statements regarding early Vedic culture are correct ?

A. Polygamy was practised, but polyandry was not.

B. In Rigveda, there is little trace of the rigid restrictions typical of caste system.

C. 'Viś' was a bigger socio-political structure than 'Grāma'.

D. The foundation of socio-political structure in Rigvedic society was village.

Choose the correct answer :

(1) A and B only (2) A, B and C only

(3) A and D only (4) A, B, C and D

తొలి వైదిక సంస్కృతికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి సరియైనవి ?

A. బహుభార్యత్వం ఉండేది, కాని బహుభర్తృత్వం ఉండేది కాదు.

B. ఋగ్వేదములో కులవ్యవస్థకు సంబంధించిన ధృడ కట్టు బాట్ల దాఖలాలు లేవు.

C. 'గ్రామం' కన్న 'విస్' అనేది సాంఘిక-రాజకీయ పరంగా పెద్దది.

D. సాంఘిక-రాజకీయ పరంగా ఋగ్వేదకాలం నాటి సంఘానికి పునాది రాయి గ్రామం.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) A మరియు D మాత్రమే (4) A, B, C మరియు D

3. Which of the following statements regarding Buddhist sects are correct ?

A. Sthaviravada believed in the concept of Nirvana.

B. Sarvastivadins viewed constituents of phenomenon as not wholly momentary but existing forever in latent form.

C. Sammitiyas propagated the doctrine of soullessness.

D. Sautrantikas maintained that knowledge of outside world is only a feasible inference.

Choose the correct answer :

(1) A and C only (2) A, B and C only

(3) B and D only (4) A, B and D only

బౌద్ధ శాఖల గురించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి నిజమైనవి ?

A. స్థవిరావాద నిర్వాణ సిద్ధాంతాన్ని నమ్మింది.

B. దృగ్విషయం భాగాలు కేవలం క్షణికమైనవిగా గాక శాశ్వతంగాను, గుప్తంగాను కొనసాగుతాయని సర్వస్తివాదులు విశ్వసించిరి.

C. ఆత్మలేమి సిద్ధాంతాన్ని సమ్మితీయులు ప్రచారం చేసిరి.

D. బాహ్య ప్రాపంచిక విషయ పరిజ్ఞానము సాధ్యపడే నిష్కర్ష అని సౌత్రాంతికులు నమ్మిరి.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) B మరియు D మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

4. Match the following land types with their meaning :

Land types		*Meaning*
A. Aprahata	I.	Desert
B. Shadvala	II.	Fallow
C. Sharkavati	III.	Fertile
D. Urvara	IV.	Grassy
	V.	Sandy

Choose the correct answer :

(1) A-I; B-V; C-IV; D-III (2) A-II; B-IV; C-V; D-III
(3) A-II; B-V; C-IV; D-I (4) A-V; B-II; C-IV; D-I

క్రింది భూముల రకాలు, వాటి అర్థములను జతపరచుము :

రకాలు		*అర్థము*
A. అప్రహత	I.	ఎడారి
B. షద్వల	II.	బీడు
C. షర్కావతి	III.	సారవంతమైన
D. ఉర్వర	IV.	గడ్డిమయమైన
	V.	ఇసుకతో కూడిన

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-I; B-V; C-IV; D-III (2) A-II; B-IV; C-V; D-III
(3) A-II; B-V; C-IV; D-I (4) A-V; B-II; C-IV; D-I

5. Which option of the following sequences indicates the correct chronological order of the religious leaders ?

(1) Shankaracharya – Ramanuja – Chaitanya (2) Ramanuja – Shankaracharya – Chaitanya
(3) Ramanuja – Chaitanya – Shankaracharya (4) Shankaracharya – Chaitanya – Ramanuja

క్రింది క్రమాలలో ఏ ఎంపిక మత పెద్దల సరైన కాలక్రమానుసారంని సూచిస్తుంది ?

(1) శంకరాచార్య – రామానుజ – చైతన్య (2) రామానుజ – శంకరాచార్య – చైతన్య
(3) రామానుజ – చైతన్య – శంకరాచార్య (4) శంకరాచార్య – చైతన్య – రామానుజ

6. Match the following kings in South India defeated by Samudra Gupta, as mentioned in Prayaga Prasasthi, with their kingdoms :

King		*Kingdom*
A. Mahendra	I.	Kottura
B. Vishnugopa	II.	Kosala
C. Hasthi Verma	III.	Kanchi
D. Svamidutta	IV.	Vengi

Choose the correct answer :

(1) A-II; B-IV; C-III; D-I (2) A-IV; B-II; C-I; D-III
(3) A-II; B-III; C-IV; D-I (4) A-I; B-IV; C-II; D-III

ప్రయాగ ప్రశస్తి ప్రకారం సముద్ర గుప్తుడు, దక్షిణ భారతదేశంలో ఓడించిన క్రింది రాజుల పేర్లను వారి రాజ్యాలతో జతపరచుము :

రాజు		*రాజ్యం*
A. మహేంద్ర	I.	కొత్తూర
B. విష్ణుగోప	II.	కోసల
C. హస్తి వర్మ	III.	కంచి
D. స్వామిదత్త	IV.	వేంగి

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-IV; C-III; D-I (2) A-IV; B-II; C-I; D-III
(3) A-II; B-III; C-IV; D-I (4) A-I; B-IV; C-II; D-III

7. Consider the following statements :

A. Parantaka I took the title of Madurantaka and Maduraikonda.

B. Parantaka I defeated the combined armies of the Pandyas and the King of Sri Lanka in the Battle of Vellur.

C. Chola territorial expansion did not continue under Rajendra I, the son and successor of Raja Raja.

Which of the above statements is/are correct ?

(1) A and C only (2) B and C only (3) A and B only (4) C only

క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము :

A. ఒకటో పరాంతకుడు మదురాంతక మరియు మదురైకొండ అనే బిరుదులు వహించెను.

B. వెల్లూరు యుద్ధంలో ఒకటో పరాంతకుడు పాండ్య రాజు, శ్రీలంక రాజుల ఉమ్మడి సైన్యాలను ఓడించెను.

C. రాజ రాజ కుమారుడైన ఒకటవ రాజేంద్ర కాలంలో చోళ సామ్రాజ్య విస్తర ఆగిపోయింది.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మరియు C మాత్రమే (2) B మరియు C మాత్రమే (3) A మరియు B మాత్రమే (4) C మాత్రమే

8. Match List I with List II :

List I		*List II*
A. Tools	I.	Paintings
B. Colours	II.	Seals
C. Indus	III.	Post Paleolithic
D. Bearded man	IV.	Steatite

Choose the correct answer :

(1) A-III; B-I; C-II; D-IV (2) A-I; B-III; C-II; D-IV

(3) A-II; B-III; C-IV; D-I (4) A-I; B-IV; C-II; D-III

క్రింది జాబితా I ను జాబితా II తో జతపరచుము :

జాబితా I		*జాబితా II*
A. పనిముట్లు	I.	చిత్రాలు
B. రంగులు	II.	ముద్రికలు
C. సింధు	III.	పాత శిలాయుగ మలిదశ
D. గడ్డంగల మనిషి	IV.	సబ్బురాయి

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-III; B-I; C-II; D-IV (2) A-I; B-III; C-II; D-IV

(3) A-II; B-III; C-IV; D-I (4) A-I; B-IV; C-II; D-III

9. Match the following :

A. Samaharta	I.	Collector of land revenue
B. Sannidhata	II.	Treasurer
C. Dharmasthiya	III.	Courts which decided personal disputes
D. Kantakasodhana	IV.	Courts which decided upon matters related to individuals and the state

Choose the correct answer :

(1) A-II; B-I; C-IV; D-III (2) A-I; B-II; C-III; D-IV

(3) A-I; B-II; C-IV; D-III (4) A-II; B-I; C-III; D-IV

క్రింది వాటిని జతపరచుము :

A. సమహర్త	I.	భూమి శిస్తు వసూలు చేసే అధికారి
B. సన్నిధాత	II.	కోశాధికారి
C. ధర్మస్తియ	III.	వ్యక్తిగత తగవులు పరిష్కరించు న్యాయ స్థానాలు
D. కంటకసోధన	IV.	వ్యక్తులకు మరియు రాజ్యానికి గల తగవులను పరిష్కరించు న్యాయస్థానాలు

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-I; C-IV; D-III (2) A-I; B-II; C-III; D-IV

(3) A-I; B-II; C-IV; D-III (4) A-II; B-I; C-III; D-IV

10. Consider the following statements :

A. Harshavardhana wrote three plays named 'Ratnavali', 'Priyadarshika' and 'Nagananda'.

B. 'Nagananda' is about the Jain prince Jimūtavahana.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము :

A. హర్షవర్ధనుడు 'రత్నావళి', 'ప్రియదర్శిక', 'నాగానంద' అను మూడు నాటకాలను రచించెను.

B. 'నాగానంద' జైన రాకుమారుడైన జీమూతవాహనునికి సంబంధించింది.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

11. Which of the following statements about Muhammad-Bin-Tughlaq are correct ?

A. He continued Khilji's policy of reducing the village headmen, namely 'khuts' and 'muqaddams' to ordinary cultivators.

B. He created a separate department called 'diwan-i-amir-i-kohi'.

C. His agrarian reforms had a long term impact, but failed disastrously during his reign.

D. He established new measurement of yard called 'gazz-i-sikandari'.

Choose the correct answer :

(1) B and C only (2) A, B and C only

(3) A, B, C and D (4) A and D only

మహమ్మద్-బీన్-తుగ్లక్‌కు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

A. గ్రామనాయక వర్గానికి చెందిన 'ఖూట్' 'ముకద్దమ్' లను సాధారణ వ్యవసాయదారులుగా మార్చిన ఖిల్జీ సంస్కరణలను కొనసాగించెను.

B. 'దివాన్-ఇ-అమీర్-ఇ-కోహి' అనే ప్రత్యేక శాఖను స్థాపించెను.

C. అతని వ్యవసాయ సంస్కరణలు దీర్ఘకాలిక ప్రభావాన్ని కలిగి వుండేవి, కాని తన పాలనలో అవి తీవ్రంగా విఫలమయ్యాయి.

D. అతడు ''గాజ్-ఇ-సికందరి'' అనే కొత్త గజము కొలబద్ధను ప్రవేశపెట్టెను.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) A, B, C మరియు D (4) A మరియు D మాత్రమే

12. Consider the following statements :

A. Alauddin Khilji had set up four markets at Delhi as part of market reforms.

B. Each market was under the control of a high officer called Shahna.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. మార్కెట్ సంస్కరణలలో భాగంగా అల్లాఉద్దీన్ ఖిల్జీ డిల్లీలో నాలుగు మార్కెట్లను స్థాపించెను .

B. ప్రతీ మార్కెట్ ఉన్నత అధికారి అయిన షహన అధీనంలో ఉన్నది.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

13. Which of the following statements are correct ?

A. The Firdausi order was a branch of the Suhrawardi.

B. The Shattari order was an orthodox order.

C. The Qureshi order of Sufism flourished in the Deccan.

D. Chishti Sufis belonged to three different branches of the Chishti order – Nagauriya, Sabiriya and Nizamiya.

Choose the correct answer :

(1) A, B and C (2) B, C and D (3) A, B and D (4) A, C and D

ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి సరియైనవి ?

A. ఫిరదౌసి వర్గము సుహ్రావర్దిలో ఒక భాగం.

B. షత్తరి వర్గము ఒక సనాతన వర్గం.

C. సుఫీమతంలో ఖురేషి వర్గము దక్కనులో వర్ధిల్లింది.

D. చిస్తి సూఫీలు చిస్తి వర్గమునకు సంబంధించిన మూడు వివిధ భాగాలైన – నాగౌరియ, సబిరియ మరియు నిజామియ కు చెందినవారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C (2) B, C మరియు D (3) A, B మరియు D (4) A, C మరియు D

14. Which of the following statements are correct ?

A. Ramananda belonged to Vaishnava Bhakti tradition.

B. Ramananda preached in the language of the common people.

C. Vallabhacharya was the founder of Pushtimarga.

D. Jayadeva's Gita Govinda was composed in Hindi.

Choose the correct answer :

(1) A and B only (2) A, B and C (3) A, B, C and D (4) A, C and D

క్రింది వాటిలో సరియైన వ్యాఖ్యలు ఏవి ?

A. రామానందుడు వైష్ణవ భక్తి మార్గమునకు చెందిన వాడు.

B. రామానందుడు సామాన్య ప్రజల భాషలో బోధించెను.

C. వల్లభాచార్యుడు పుష్టిమార్గని స్థాపించెను.

D. జయదేవుడు "గీత గోవింద"ను హిందీ భాషలో రచించెను.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C (3) A, B, C మరియు D (4) A, C మరియు D

15. Consider the following statements about coinage during Akbar's reign :

A. Coins were minted in three metals, namely gold, silver and copper.

B. There was free and open minting system and mints were widely distributed.

Which of the above statements is/are correct ?

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

అక్బర్ పాలనా కాలంనాటి నాణేలకు సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము :

A. నాణేలు బంగారు, వెండి, రాగి అనే మూడు లోహాలతో ముద్రించబడ్డాయి.

B. స్వేచ్ఛగా మరియు బహిరంగంగా నాణేలను ముద్రించే పద్ధతి వుండేది. టంకశాలలు విస్తారంగా వుండేయి.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

16. Match the following works with their respective writers or compilers :

Work	*Writer*
A. Padshah Nama	I. Muhammad Kazim
B. Humayun Nama	II. Abul Fazl
C. Alamgir Nama	III. Humayun
D. Akbar Nama	IV. Abdul Hamid Lahori
	V. Gulbadan Begum

Choose the correct answer :

(1) A-II; B-III; C-V; D-IV (2) A-IV; B-V; C-I; D-II

(3) A-II; B-V; C-III; D-IV (4) A-IV; B-III; C-I; D-II

క్రింది గ్రంథములను వాటిని వ్రాసినవారి పేర్లతో జతపరచుము :

గ్రంథము	*వ్రాసినవారు*
A. పాద్షా నామ	I. ముహమ్మద్ ఖాజిమ్
B. హుమయున్ నామ	II. అబుల్ ఫజల్
C. ఆలమ్‌గిర్ నామ	III. హుమయున్
D. అక్బర్ నామ	IV. అబ్దుల్ హమీద్ లహోరి
	V. గుల్బదన్ బేగం

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-III; C-V; D-IV (2) A-IV; B-V; C-I; D-II

(3) A-II; B-V; C-III; D-IV (4) A-IV; B-III; C-I; D-II

17. Which of the following statements about 'Ashtapradhan' in Maratha administration is **incorrect** ?

(1) 'Ashtapradhan' had no collective responsibility, each minister was directly responsible to the ruler.

(2) 'Dabir' was responsible for intelligence, and household affairs.

(3) 'Peshwa' looked after finances and general administration.

(4) 'Majumdar' was the accountant.

మరాఠాల పరిపాలనా విధానములోని 'అష్టప్రధాన్' లకు సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలలో **సరికానిది** ఏది ?

(1) 'అష్టప్రధాన్' లకు ఉమ్మడి బాధ్యత ఉండేది కాదు. ప్రతి ఒక్క మంత్రి రాజుతో నేరుగా బాధ్యత గలిగి వుండేవాడు.

(2) 'దాబిర్' గూఢచారి వ్యవస్థ, మరియు గృహవిషయాలకు బాధ్యుడు.

(3) 'పేష్వా' ఆర్థిక విషయాలు, సాధారణ పరిపాలనా విషయాలను పర్యవేక్షించాడు.

(4) 'మజుందార్' ఆదాయ వ్యయ గణకుడు.

18. Consider the following statements :

A. Ali Adil Shah appointed the well-known Sanskrit scholar 'Waman Pandit' in his court.

B. Gol Gumbaz, built in 1660, was a mausoleum for Ibrahim Adil Shah.

C. Mohammad Adil Shah composed a book called 'Kitab-i-Nauras'.

D. Ibrahim Adil Shah-II was also called 'Jagat Guru'.

Which of the above statements are **incorrect** ?

(1) A and D only (2) A, B and C only

(3) B, C and D only (4) B and C only

క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము :

A. అలి అదిల్ షా సుప్రసిద్ధ సంస్కృత పండితుడు 'వామన్ పండిట్'ను తన ఆస్థానంలో నియమించెను.

B. 1660 లో నిర్మించబడిన గోల్ గోంబజ్, ఇబ్రహిం అదిల్ షా యొక్క సమాధి.

C. 'కితాబ్-ఇ-నౌరస్' అనే గ్రంథాన్ని మహమ్మద్ అదిల్ షా రచించాడు.

D. రెండవ ఇబ్రహిం అదిల్ షా, 'జగత్ గురు'గా కూడా పిలువబడెను.

పై వ్యాఖ్యలో ఏవి సరియైనవి **కావు** ?

(1) A మరియు D మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే (4) B మరియు C మాత్రమే

19. Match the following :

	List I		*List II*
A.	Amatya	I.	Finance Minister
B.	Waqianavis	II.	Officer recording proceedings of the court
C.	Sachiv	III.	In-charge of the Royal Secretariat
D.	Sumant	IV.	Foreign Minister

Choose the correct answer :

(1) A-II; B-I; C-IV; D-III (2) A-I; B-II; C-III; D-IV

(3) A-III; B-II; C-I; D-IV (4) A-IV; B-III; C-II; D-I

క్రింది వాటిని జతపరచుము :

	జాబితా I		*జాబితా II*
A.	అమాత్య	I.	ఆర్థిక మంత్రి
B.	వాకియానావిస్	II.	ఆస్థానంలో జరిగే కార్యక్రమాలను రికార్డు చేసే అధికారి
C.	సచివ్	III.	రాచకార్యాలయ నిర్వాహకుడు
D.	సుమంత్	IV.	విదేశాంగ మంత్రి

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-I; C-IV; D-III (2) A-I; B-II; C-III; D-IV

(3) A-III; B-II; C-I; D-IV (4) A-IV; B-III; C-II; D-I

20. Arrange the following foreign travellers in chronological order of their visit to Vijayanagara kingdom :

A. Abdur Razzaq B. Afanasy Nikitin C. Domingo Paes

D. Fernao Nuniz E. Nicolo Conti

Choose the correct answer :

(1) E, B, A, D, C (2) A, E, B, D, C (3) E, A, B, C, D (4) A, C, E, B, D

విజయనగర రాజ్యాన్ని సందర్శించిన ఈ క్రింది విదేశీ యాత్రికులను కాలక్రమానుసారంగా అమర్చండి :

A. అబ్దుర్ రజాక్ B. అఫనాసి నికితిన్ C. డోమింగో పెయిస్

D. ఫెర్నవో న్యూనిజ్ E. నికొలో కొంటి

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) E, B, A, D, C (2) A, E, B, D, C (3) E, A, B, C, D (4) A, C, E, B, D

21. Which of the following statements about French East India Company is/are correct ?

A. French East India Company's headquarters were shifted to Pondicherry from Surat.

B. It had a central board of directors which was known as 'Gentlemen Seventeen'.

C. One of its notable features was constant quarrels and rivalry among its officers which affected its operations in India.

Choose the correct answer :

(1) A only (2) B and C only

(3) A and C only (4) A, B and C

ఫ్రెంచ్ తూర్పు ఇండియా కంపెనీకి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి ?

A. ఫ్రెంచ్ తూర్పు ఇండియా కంపెనీ ప్రధాన కేంద్రం సూరత్ నుండి పాండిచ్చేరికి మార్చబడింది.

B. దానికి 'జంటిల్‌మెన్ సెవన్‌టీన్' అనే ఒక కేంద్రీయ బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ వుండేది.

C. దీనిని గుర్తించదగిన లక్షణాలలో ఒకటి, ఇందులోని అధికార్లు తరచు పోట్లాటలు, విరోధాలు గలిగి ఉన్నందున భారతదేశంలో వారి కార్యకలాపాలు దెబ్బతిన్నవి.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C

22. Arrange the following in chronological order :

A. Cornwallis assumes office as Governor General for the first time
B. The Third Anglo-Mysore War
C. Battle of Kharda between the Nizam and the Marathas
D. Ranjit Singh captures Lahore
E. Vellore Mutiny

Choose the correct answer :

(1) A, B, C, D, E (2) B, A, C, D, E (3) C, A, B, D, E (4) C, B, A, E, D

క్రింది వాటిని కాలక్రమానుసారంగా అమర్చండి :

A. కార్న్‌వాలీస్ మొట్టమొదటి సారిగా గవర్నర్ జనరల్ పదవి చేపట్టెను
B. మూడవ ఆంగ్లో-మైసూరు యుద్ధం
C. నిజాంకు మరియు మరాఠాలకు మధ్య జరిగిన ఖార్డా యుద్ధం
D. లాహోర్ ను రంజిత్ సింగ్ ఆక్రమించుకొనుట
E. వెల్లూరు తిరుగుబాటు

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B, C, D, E (2) B, A, C, D, E (3) C, A, B, D, E (4) C, B, A, E, D

23. Which of the following statements are correct ?

A. Raja Rammohan Roy originally wrote 'Gift to Monotheists' in Persian language.
B. Raja Rammohan Roy believed that the ancient Hindu texts preached Monotheism.
C. Ishwar Chandra Vidyasagar founded the Widow Remarriage Association.
D. Founders of Paramahansa Mandali believed in Monotheism.

Choose the correct answer :

(1) A and C only (2) C and D only
(3) B, C and D only (4) A, B and D only

క్రింది వ్యాఖ్యలలో సరైనవి ఏవి ?

A. రాజా రామోహన్ రాయ్ 'ఏకేశ్వరోపాసకులకు బహుమతి' ని మొదట పర్షియా భాషలో వ్రాసెను.
B. ప్రాచీన హిందూ గ్రంథాలు ఏకేశ్వరోపాసనను బోధించాయని రాజా రామోహన్ రాయ్ విశ్వశించెను.
C. వితంతు పునర్వివాహ సంఘాన్ని ఈశ్వర చంద్ర విద్యాసాగర్ స్థాపించాడు.
D. పరమహంస మండలి వ్యవస్థాపకులు ఏకేశ్వరో పాసనను నమ్మినారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) C మరియు D మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

24. Which of the following statements are correct ?

A. The first public theatre named 'National Theatre' was set up in Calcutta in 1872.
B. *Neeldarpan* (1860) was on the oppression of indigo planters in Bengal.
C. Michael Madhusudan Datta wrote *Neeldarpan* (1860).
D. *Ananda Math* (1882) was set up against the background of the Sanyasi rebellion.

Choose the correct answer :

(1) A, B and C (2) A, C and D (3) A, B and D (4) B, C and D

క్రింది వ్యాఖ్యలలో సరైనవి ఏవి ?

A. 1872 లో కలకత్తాలో స్థాపించిన 'జాతీయ నాటకశాల' మొట్టమొదటి ప్రజా నాటకశాల.
B. *నీల్‌దర్పన్* (1860) బెంగాల్‌లోని నీలిమందు పెంపకందారుల అణచివేతకు సంబంధించినది.
C. మైఖెల్ మధుసూదన్ దత్త *నీల్‌దర్పన్* (1860) రచించాడు.
D. *ఆనందమఠ్* (1882) సన్యాసి తిరుగుబాటు నేపధ్యం గలిగింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C (2) A, C మరియు D (3) A, B మరియు D (4) B, C మరియు D

25. Arrange the following events in chronological order :

A. Indian National Congress passed 'Purna Swaraj' resolution.
B. Nehru Report was submitted at Lucknow Session of the All Party Conference.
C. Gandhi-Irwin Pact.
D. E.V. Ramaswamy Naicker left the Congress.
E. First Round Table Conference.

Choose the correct answer :

(1) D, B, A, E, C (2) E, C, D, A, B (3) A, B, D, E, C (4) D, A, B, C, E

క్రింది సంఘటనలను వాటి కాలక్రమానుసారంగా ఏర్పాటు చేయుము :

A. భారత జాతీయ కాంగ్రెసు 'పూర్ణ స్వరాజ్' తీర్మానాన్ని చేసింది.
B. లక్నోలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో 'నెహ్రూ రిపోర్ట్' సమర్పించబడింది.
C. గాంధి-ఇర్విన్ ఒప్పందం.
D. ఇ.వి. రామస్వామి నాయకర్ కాంగ్రెసును వదలి పెట్టెను.
E. మొదటి రౌండ్ టేబుల్ సమావేశము.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) D, B, A, E, C (2) E, C, D, A, B (3) A, B, D, E, C (4) D, A, B, C, E

26. Which of the following reformers was ***not*** among the founders of a religious association called 'Rehnumai Mazadayasan Sabha' ?

(1) Dadabhai Naoroji (2) Sayyid Ahmed Khan
(3) Furdonji Naoroji (4) S.S. Bengalee

క్రింది ఇవ్వబడిన సంస్కర్తలలో ఎవరు 'రెహనుమాయ్ మజదయాసన్ సభ' అనే మత సంఘాన్ని స్థాపించిన వారిలో ***లేరు*** ?

(1) దాదాభాయ్ నౌరోజి (2) సయ్యద్ అహమద్ ఖాన్
(3) ఫుర్డోన్జీ నౌరోజి (4) ఎస్.ఎస్. బెంగాలీ

27. The Famine Enquiry Commission of 1880 led by Sir Richard Strachey is associated with which policy shift ?

(1) Increased government responsibility for food relief
(2) Emphasis on free market mechanisms to address famines
(3) Introduction of a universal Public Distribution System
(4) Prioritization of infrastructure development in famine prone areas

సర్ రిచర్డ్ స్ట్రాచీ, అధ్యక్షతన 1880 లో ఏర్పాటయిన 'కరువు విచారణ కమిషన్', ఎటువంటి విధాన మార్పుతో సంబంధము కలిగింది ?

(1) ఆహార ఉపశమనం విషయంలో ప్రభుత్వ బాధ్యత పెంచబడింది
(2) కరువు పరిస్థితులను ఉద్దేశించి స్వేచ్ఛా మార్కెట్ మెకానిజం కి ప్రాధాన్యత
(3) సార్వత్రిక పౌర సరఫరాల పద్ధతి ప్రవేశపెట్టడం
(4) కరువు బాధిత ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు పెంపొందించడానికి ప్రాధాన్యత ఇవ్వడం

28. Arrange the following events related to the Jallianwala Bagh massacre in chronological order :

A. British authorities passed the Rowlatt Act.
B. General Dyer ordered troops to open fire on unarmed protesters.
C. Mass protest meeting held at Jallianwala Bagh, Amritsar.
D. Martial law is imposed in Amritsar.
E. Rabindranath Tagore renounces his Knighthood in protest.

Choose the correct answer :

(1) A, C, B, D, E (2) C, A, B, E, D (3) A, C, E, B, D (4) C, A, D, B, E

జలియన్‌వాల బాగ్ నరమేధం కు సంబంధించిన క్రింది సంఘటనలను వాటి కాలానుక్రమంగా అమర్చుము :

A. బ్రిటిష్ అధికారులు రౌలత్ చట్టాన్ని జారీ చేసిరి.
B. నిరాయుధులైన ఆందోళనకారులపై జనరల్ డయ్యర్ తన సైన్యాలను కాల్పులకు ఆదేశించెను.
C. అమృత్‌సర్ వద్ద గల జలియన్ వాల బాగ్ వద్ద సామూహిక ఆందోళనా సభ ఏర్పాటు.
D. అమృత్‌సర్ లో సైనిక చట్టాలు విధించబడ్డాయి.
E. నిరసన తెలియజేస్తూ, రవీంద్రనాథ ఠాగూర్ తన సర్ బిరుదు (Knighthood) ను త్యజించాడు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, C, B, D, E (2) C, A, B, E, D (3) A, C, E, B, D (4) C, A, D, B, E

29. Which of the following were objectives of the All India Kisan Sabha formed in 1936 ?

A. To fight for the rights of peasants and agricultural workers
B. To demand better working conditions in factories
C. To advocate for land reforms and redistribution of land
D. To support the Indian National Congress in its struggle for Independence

Choose the correct answer :

(1) A, B and D (2) A, B and C (3) B, C and D (4) A, C and D

1936 లో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ యొక్క ప్రధాన ఉద్దేశాలు క్రింది వాటిలో ఏవి ?

A. రైతులు, రైతు కూలీల హక్కుల కోసం పోరాడడం
B. కర్మాగారాలలో మెరుగైన పని పరిస్థితులనడగడం
C. భూ సంస్కరణలు, భూములను పునఃపంపిణీ చేయడాన్ని సమర్థించడము
D. స్వాతంత్ర ఉద్యమంలో భారత జాతీయ కాంగ్రెసుకు మద్దతునివ్వడం

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు D (2) A, B మరియు C (3) B, C మరియు D (4) A, C మరియు D

30. Arrange the following events related to the Partition of India in chronological order :

A. Mountbatten Plan announced.
B. Direct Action Day observed by the Muslim League.
C. Radcliffe Line drawn to demarcate India and Pakistan.
D. Indian Independence Act passed by the British Parliament.

Choose the correct answer :

(1) B, C, D, A (2) A, B, C, D (3) B, A, C, D (4) B, D, C, A

భారత విభజనకు సంబంధించిన క్రింది సంఘటనలను కాలానుక్రమంగా అమర్చండి :

A. మౌంట్ బాటన్ ప్రణాళిక ప్రకటన.
B. ముస్లింలీగ్ 'ప్రత్యక్ష చర్య దినం' పాటించుట.
C. భారతదేశానికి, పాకిస్థాన్‌కు మధ్య విభజనకై రాడ్‌క్లిఫ్ రేఖను ఖరారు చేయడం.
D. బ్రిటిషు పార్లమెంటు భారత స్వాతంత్ర చట్టం ఆమోదించింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, C, D, A (2) A, B, C, D (3) B, A, C, D (4) B, D, C, A

31. Consider the following statements :

A. At Dhulikatta, a fortified town was excavated.
B. It was situated amidst fertile red soil on the banks of river Godavari.
C. At the centre of the Dhulikatta fort were found a palace complex, residential quarters and granaries.
D. Most of these structures were built with stone.

Which of the above statements are correct ?

(1) A and B only (2) A and C only
(3) B and C only (4) A, B and D

క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము :

A. ధూళికట్ట వద్ద ఒక పరిష్టమైన కోట త్రవ్వకాలలో బయట పడింది.
B. అది గోదావరి నది ఒడ్డున మిక్కిలి సారవంతమైన ఎర్రని నేలల మధ్య వుంది.
C. ధూళికట్ట కోట మధ్యలో ఒక రాజప్రాసాదము, మానవ ఆవాసాలు, ధాన్యాగారాలు కనుగొనబడ్డాయి.
D. అక్కడ అనేక భవనాలు రాతితో కట్టబడ్డాయి.

పై వ్యాఖ్యలలో ఏవి సరియైనవి ?

(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే
(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు D

32. Which among the following modern places was exemplified as 'Pottalikanagara' in the Western Chalukyan inscriptions ?

(1) Patancheru (2) Patighanpur (3) Penjerla (4) Punjagutta

పశ్చిమ చాళుక్యుల శాసనాలలో ఉదహరించబడిన 'పొట్టలిక నగరం' ప్రస్తుతం ఈ క్రింది వాటిలో ఏది ?

(1) పఠాన్‌చేరు (2) పాతిఘన్‌పూర్ (3) పెంజెర్ల (4) పంజగుట్ట

33. Which of the following statements is ***not*** correct with regard to the organization of the army of the Velamas of Rachakonda and Devarakonda ?

(1) Selagola – Refers to the army using javelin or spear
(2) Vilukandru – Refers to archers and bowmen
(3) Kaijitagandru – Refers to soldiers who use catapults (pashana yantras)
(4) Ekkati – Refers to soldiers handling heavy weapons like maces

రాచకొండ మరియు దేవరకొండ వెలమరాజుల సైనిక సంస్థకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది సరియైనది కాదు ?

(1) సెలగోల – ఈటెలు, లేదా బల్లెములను ఉపయోగించు సైన్యాన్ని సూచిస్తుంది
(2) విలుకాండ్రు – విలుకాండ్రులు, విల్లులను ఉపయోగించేవారిని సూచిస్తుంది
(3) కైజీతగాండ్రు – గిల్లేరు (పాషన యంత్రాల)ను ఉపయోగించే సైనికులను సూచిస్తుంది
(4) ఎక్కటి – గధలు వంటి బరువైన ఆయుధాలను ఉపయోగించు సైనికులను సూచిస్తుంది

34. Which of the following sites belonged to Mahayana Buddhist establishment ?

(1) Dhulikatta (2) Nelakondapalli
(3) Pashigaon (4) Kondapur

ఈ క్రింది స్థలాలలో మహాయాన బౌద్ధమతానికి చెందిన స్థావరం ఏది ?

(1) ధూళికట్ట (2) నెలకొండపల్లి
(3) పాషిగాం (4) కొండాపూర్

35. Which of the following statements about Vishnukundins are correct ?

A. Vishnukundins' family deity was Sriparvataswamy.
B. Since they were staunch followers of Vedic religion, they persecuted followers of Buddhism and Jainism.
C. They established Ghatikas (Vedic Schools) and made significant contribution towards growth of literacy.
D. Kesari (Lion) was the emblem of Vishnukundins.

Choose the correct answer :

(1) A, B and C (2) B, C and D (3) A, C and D (4) A, B and D

విష్ణుకుండినులకు సంబంధించిన ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి సరియైనవి ?

A. విష్ణుకుండినుల కుల దైవం శ్రీపర్వత స్వామి.
B. వైదిక మతాన్ని గాఢంగా అనుసరించిన వీరు బౌద్ధ మరియు జైన మతం వారిని వేధింపులకు గురిచేశారు.
C. వారు ఘటిక (వైదిక పాఠశాలలు) లను స్థాపించి అక్షరాస్యత వ్యాప్తికి గణనీయమైన సహకారం అందించారు.
D. కేసరి (సింహం) విష్ణుకుండినుల చిహ్నం.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C (2) B, C మరియు D (3) A, C మరియు D (4) A, B మరియు D

36. Which of the following statements is/are correct ?

A. Arikesari II erected a triumph pillar at Kalapriyam.
B. Adityalaya was built at Vemulavada.

Choose the correct answer :

(1) A only (2) B only
(3) Both A and B (4) Neither A nor B

క్రింది ప్రతిపాదనలలో ఏది/ఏవి సరియైనవి ?

A. కాలప్రియం వద్ద రెండవ అరికేసరి విజయ స్థంభాన్ని నిలబెట్టాడు.
B. వేములవాడలో ఆదిత్యాలయాన్ని నిర్మించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే
(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

37. In which place during the time of Qutbshahis were tombs of two holy men, one a Hindu and another a Muslim, both attracting a large number of people, noticed ?
(1) Kautalam (2) Rayachoti (3) Pileru (4) Gutti

కుతుబ్ షాహీల కాలంలో, ఏ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ప్రజలను ఆకర్షించే ఇద్దరు పవిత్ర వ్యక్తులు అందులో ఒకరు హిందు, ఇంకొకరు ముస్లిం సమాధులు గుర్తించబడినవి ?
(1) కౌతలం (2) రాయచోటి (3) పీలేరు (4) గుత్తి

38. Mulla Wajahi wrote the story of Bhagmati and Mohammad Quli Qutb Shah in a poetic form. What was this poem called ?
(1) Thandkala (2) Basant (3) Qutub Mushteri (4) Kulliyat

భాగమతి మరియు మహమ్మద్ కులి కుతుబ్ షా గాథను పద్యరూపంలో ముల్ల వజాహి రచించాడు.
ఈ పద్యాన్ని ఏమంటారు ?
(1) తాండ్‌కల (2) బసంత్ (3) కుతుబ్ ముష్తెరి (4) కుల్లియాత్

39. Identify the correct pairs :
A. Kusumayudha I – *Ranamardanavaya-kulatilaka*
B. Kusumaditya – *Muttanegalla*
C. Nagatiraja – *Vivekanarayana*
D. Kusumayudha V – *Marbalakesari*
Choose the correct answer :
(1) A and B (2) A and C (3) A, B and C (4) A, B, C and D

సరియైన జతను గుర్తించుము :
A. కుసుమాయుధ I – *రణమర్దానవయకులతిలక*
B. కుసుమాదిత్య – *ముత్తనెగల్ల*
C. నాగతిరాజ – *వివేకనారాయ*
D. కుసుమాయుధ V – *మార్బలకేసరి*
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A మరియు B (2) A మరియు C (3) A, B మరియు C (4) A, B, C మరియు D

40. Identify the **wrong** pair :
(1) Mallana – *Rukmangada Charitramu*
(2) Madikisingana – *Padmapuranam*
(3) Peddana – *Kavyalankara Chintamani*
(4) Ananta – *Chandodarpanam*

సరికాని జతను గుర్తించుము :
(1) మల్లన – *రుక్మాంగద చరిత్రము*
(2) మడికిసింగన – *పద్మపురాణం*
(3) పెద్దన – *కావ్యాలంకార చింతామణి*
(4) అనంత – *చందోదర్పనం*

41. Consider the following statements :
A. 'Kharitas' were poetic Persian court letters written to the Nizam in reply to the farmans.
B. The 'Siyahaya' is the official daily record of the Hyderabad Court written in classical Persian language.
Which of the above statements is/are correct ?
(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

క్రింది ప్రతిపాదనలను పరిశీలించుము :
A. 'ఖరితాస్' అనేవి ఫర్మాన్‌లకు జవాబుగా నిజాం ప్రభువుకు పర్షియన్ భాషలో పద్యరూపంలో వ్రాయబడిన ఆస్థాన లేఖలు.
B. 'సియహాయ' అనునది హైదరాబాదు ఆస్థానంలో శాస్త్రీయ పారసీ భాషలో వ్రాయబడిన అధికారిక దినచర్య సమాచారము.
పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

42. Nizam-ul-Mulk Asafjah was in-charge of viceroyalty consisting of six subas of the Mughal Deccan. Identify them.

(1) Berar, Aurangabad, Gulburga, Bidar, Bijapur and Hyderabad-Golkonda

(2) Khandesh, Aurangabad, Berar, Bidar, Bijapur and Hyderabad-Golkonda

(3) Raichur, Bidar, Aurangabad, Osmanabad, Berar and Hyderabad-Golkonda

(4) Gulburga, Berar, Bijapur, Ahmadnagar, Khandesh and Hyderabad-Golkonda

మొగలుల ఆధీనంలో గల దక్కన్ ప్రాంతంలోని ఆరు సుబాలకు నిజాం-ఉల్-ముల్క్ అసఫ్‌ఝా వైస్రాయిగా ఉన్న వాటిని గుర్తించుము.

(1) బేరార్, ఔరంగాబాద్, గుల్బర్గా, బీదర్, బీజపూర్ మరియు హైదరాబాద్-గోల్కొండ

(2) ఖాందేష్, ఔరంగాబాద్, బేరార్, బీదర్, బీజపూర్ మరియు హైదరాబాద్-గోల్కొండ

(3) రాయచూర్, బీదర్, ఔరంగాబాద్, ఉస్మానాబాద్ బేరార్ మరియు హైదరాబాద్-గోల్కొండ

(4) గుల్బర్గా, బేరార్, బీజపూర్, అహ్మదనగర్, ఖాందేష్ మరియు హైదరాబాద్-గోల్కొండ

43. Who among the following built the Ujjain Mahankali Temple in Secunderabad ?

(1) Kase Anjaiah (2) Ale Rajaiah

(3) Korapi Durgaiah (4) Suriti Appaiah

క్రింది వారిలో సికింద్రాబాదులో ఉజ్జైని మహంకాళి దేవాలయాన్ని నిర్మించిందెవరు ?

(1) కాసె అంజయ్య (2) ఆలె రాజయ్య

(3) కొరపి దుర్గయ్య (4) సురిటి అప్పయ్య

44. Hyderabad State Congress organised many Border camps as a part of 'Join India Movement'. Identify the in-charge leaders of the Border Camps and match them :

Border Camps	*In-charge*
A. Chanda Camp	I. K.V. Keshavulu
B. Balharsha	II. Kodati Narayana Rao
C. Sirivancha	III. K.V. Narsinga Rao
D. Repala	IV. Sriramulu
	V. Jamalapuram Keshava Rao

Choose the correct answer :

(1) A-I; B-II; C-III; D-V (2) A-II; B-III; C-IV; D-I

(3) A-III; B-I; C-IV; D-II (4) A-IV; B-V; C-II; D-I

'భారత్ లో విలీన ఉద్యమం'నకు సంబంధించి హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అనేక సరిహద్దు శిబిరాలు నిర్వహించింది. క్రింద ఇవ్వబడిన సరిహద్దు శిబిరాలు, వాటిని నిర్వహించిన నాయకులను గుర్తించి మరియు వాటిని జతపరచుము :

శిబిరాలు	*నాయకులు*
A. చందా శిబిరం	I. కె.వి. కేశవులు
B. బల్హార్‌షా	II. కోదాటి నారాయణ రావు
C. సిరివంచ	III. కె.వి. నరసింగ రావు
D. రేపాల	IV. శ్రీరాములు
	V. జమలాపురం కేశవ రావు

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-I; B-II; C-III; D-V (2) A-II; B-III; C-IV; D-I

(3) A-III; B-I; C-IV; D-II (4) A-IV; B-V; C-II; D-I

45. In the second session of the Andhra Mahasabha, who among the following leaders introduced the resolution demanding the abolition of untouchability and provision of equal rights to the Scheduled Castes ?

(1) B.S. Venkat Rao
(2) Bhagya Reddy Varma
(3) Arige Ramaswamy
(4) Raja Bahadur Venkata Ram Reddy

రెండవ ఆంధ్ర మహాసభ సమావేశంలో అస్పృశ్యత నివారణకు, షెడ్యూలు కులాల వారికి సమాన హక్కులను కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది ఎవరు ?

(1) బి.ఎస్. వెంకట రావు
(2) భాగ్య రెడ్డి వర్మ
(3) అరిగె రామస్వామి
(4) రాజ బహదూర్ వెంకట రామ రెడ్డి

46. Match the following sessions of Andhra Maha Sabha with the President of the session :

Session		*President*
A. Fourth Andhra Maha Sabha	I.	Konda Venkata Ranga Reddy
B. Fifth Andhra Maha Sabha	II.	Mandumula Narsinga Rao
C. Sixth Andhra Maha Sabha	III.	Ravi Narayan Reddy
D. Eighth Andhra Maha Sabha	IV.	Suravaram Pratapa Reddy
	V.	Madapati Hanumantha Rao

Choose the correct answer :

(1) A-IV; B-II; C-I; D-V
(2) A-III; B-V; C-IV; D-I
(3) A-II; B-III; C-V; D-IV
(4) A-V; B-I; C-II; D-III

క్రింది ఆంధ్ర మహాసభ సమావేశాలు, వాటికి అధ్యక్షులను జతపరచుము :

సమావేశం		*అధ్యక్షులు*
A. నాల్గవ ఆంధ్ర మహాసభ	I.	కొండా వెంకట రంగా రెడ్డి
B. అయిదవ ఆంధ్ర మహాసభ	II.	మందుముల నరసింగ రావు
C. ఆరవ ఆంధ్ర మహాసభ	III.	రావి నారాయణ రెడ్డి
D. ఎనిమిదవ ఆంధ్ర మహాసభ	IV.	సురవరం ప్రతాప రెడ్డి
	V.	మాడపాటి హనుమంత రావు

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-IV; B-II; C-I; D-V
(2) A-III; B-V; C-IV; D-I
(3) A-II; B-III; C-V; D-IV
(4) A-V; B-I; C-II; D-III

47. Consider the following statements :

A. Nadimpalli Sundaramma started Andhra Sodari Samajam.
B. Bharata Mahila Samajam was started by Yamini Purna Tilakam.

Which of the above statements is/are correct ?

(1) A only
(2) B only
(3) Both A and B
(4) Neither A nor B

క్రింది ప్రకటనలను పరిగణించండి :

A. ఆంధ్ర సోదరి సమాజాన్ని, నడింపల్లి సుందరమ్మ ప్రారంభించారు.
B. భారత మహిళా సమాజాన్ని యామిని పూర్ణతిలకం ప్రారంభించారు.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

(1) A మాత్రమే
(2) B మాత్రమే
(3) A మరియు B రెండూ
(4) A మరియు B రెండూ కావు

48. Identify the literary organisation started by Suravaram Pratapa Reddy in 1941.

(1) Vignana Mandali (2) Vignana Sarvaswam

(3) Vignana Chandrika Parishad (4) Vignana Vardhini Parishad

1941 లో సురవరం ప్రతాప్ రెడ్డి ప్రారంభించిన సాహితీ సంస్థను గుర్తించండి ?

(1) విజ్ఞాన మండలి (2) విజ్ఞాన సర్వస్వం

(3) విజ్ఞాన చంద్రిక పరిషత్ (4) విజ్ఞాన వర్ధిని పరిషత్

49. Consider the following statements :

A. In the mid 18th century the Gond tribals led by Ramji Gond revolted against the British in Adilabad.

B. He ruled the area independently with Nirmal as the capital.

C. They were treated harshly by the British and 1,000 of them along with Ramji Gond were hanged to a banyan tree near Nirmal. This tree came to be known as 'Veyyi Urula Marri'.

D. Kumaram Bheem gave the slogan 'Jal-Jungle-Jameen'.

Which of the above statements are correct ?

(1) A and B (2) A, B and C (3) B, C and D (4) A, C and D

క్రింది ప్రతిపాదనలను పరిగణించుము :

